సాహితీస్రవంతి

ఒక చీకటి కథ

— శ్రీ "రామారావ్"

స్త్రీకి చీకటి - ఈ చీకటి కటికది.

నల్లని చీకటి ఉద్యతంగా వీచే తుపానులా పూయవాడమ వింపింది. ఊపు - వాడను ముంచింది.

అమావాస్య చీకటిలాంటి చీకటి, వ్యాపి కి బొంగళెక్కరంత విశ్వంఖలంగా, న్యాయాన్యాయ చట్టాల్లా విస్తారంగా, 'యదబ్బు, ఇంగ్లీష్' సినిమా చూసిన కాలేజీ విద్యార్థి 'సిల్వు' కోరికంత వివరీతంగా - అరవైరూపాయల గుమస్తా వర్షాలుగోళ్ళ నాలుగోపిల్ల బంగారు కలలంత హద్దులేక డా. దారీ దాపూ లేని చీకటి-ఊరుట తాడు పెల్లవేసినట్లు బాధ్యత అవరింది నిశ్చబ్దగా నిద్రపోతున్న చీకటి రత్నం చీకటిలో విద్రపోలేదు. ఆమెకు చీకటి తగదు, చీకటివ్యాపారానికి సుపువు.

దాచుకున్న కామాన్ని ఆమె కప్పగించి, కోగలనుఱర్చించి తేరికైన వంటిలో ఎల్లోకి వెళ్తాడు మనుష్యుడు.

ఒకర్నా - ఇద్దరా? వర్తాలేదు - యెందరి కోసమైనా రత్నం అక్కడే వుంది.

పదులా-ఇరువైలా? - అక్కర్లేదు. ఖరీదైన హోటల్లో కస్టమర్ కంపే ఎక్కువ. కాకా, హోటల్లో సింగిల్. కూటికన్నా చవుకు. బాబా? పీడా?, యెవరైనేం? వెలుగు లోపే హెచ్చుతగ్గులు, వెలుగులోనే బూతు, వీకులు.

నాగరికత నశించిన వెలుగు - మనుష్యం నిందిన చీకటి.

కామం ఖరీదు-చీకటి

ఇవివాలు,రత్నం సీది,కాదనదు అవునదు. ఆ క్షణం ఆమె సీది.

క్షణాన్ని ఆమెకోసం నీవు కొన్నావు.

నీ వ్యవహారాన్ని చేసుకున్నావు - నీ ఇష్టం - నీ ఇష్టం.

చీకటిలో నీ కోసం ఆమెవుంది. ఎదురు చూస్తుంది. కడుపు నెలితో వెనుకుతుంది.

"వెయ్యిరూపాయి రత్నం."

రత్నం పేరులోనే కాంతి వుంది. కాని కరిగి పోగా కొదిగట్టిన దత్నం మిగిలింది.

వెనుకటి రత్నంలో దర్పంవుంది. ప్రతి క్షుడ్రాలాగా దరిద్రం మిగిలింది. మిగిలింది ఓ పావుశేరు మాంసం. ఓ నాలు టీ కప్పుల పెత్తుటితో కాస్త ప్రాణం.

"ఎంత మత్తు మనుష్యులకు యెవరూ కారేం?"

వడుగైన కాళ్ళకీళ్ళు సడలుతున్నాయి. అరటి స్తంభాల్లా లేవా - కాళ్ళు పెళుసైన ముల కొమ్మల్లా వున్నాయి.

గూట్లో దీపిస్తే. రెండుగుక్కలు పీల్చింది రత్నం. కడుపులో మిగిలిన కప్పు టీ వల్లంగా వున్న పేగుల్లో పాడుపు.ది బుడబుడమంటూ, కాకా లో వప్పెండు గంటలు.

తను వ్యాపారం తెరచి మూడుగంటలు.

జేరమేలేదు. ఊరు ముగ్గుమానినట్లు, ఊరు శ్మశానం అయినట్లు.

నిద్ర వస్తున్నట్లు మగత-ఆకలి మగత అది.

వేళకంత ఊడీ కంటికింత నిద్రా తెల్లనే అలవాటయాయి.

అగని, అలవాటు తనను బంపుతుంది ఇప్పుడు.

తనని తైలుకు పట్టుకెళ్ళినరోజు గుర్తు తచ్చింది రత్నానికి.

తననూ తనలాంటివాళ్ళను ఓ గంపెడు మందినీ ఊళ్లో వూరేగిస్తూ తీసుకెళ్ళారు. అలా చేస్తే సిగ్గువస్తుందట.

తను సిగ్గువడ్డదా? గుర్తులేదు.

పట్టుకున్న పోలీసుతో అదే అన్నది.

"రెక్క లమ్ముకున్నా దొక్క నిండలేదు. తళ్ళమ్ముకున్నా దొక్క నిండటంలేదు. జైల్లో పెట్టి పుత్ర పుణ్యానికి కూడె.దుతెట్టాన్" అని

"... ... ..."

"జైల్లో పెడ్తే బట్టొస్తుందా పోలీసూ? రోగం వచ్చిందని మనిషిని మట్టిలో పూడిస్తే పోతదా?"

... ..."

కడుపుకాలి కాలువ గట్టుమీద పడుకున్నప్పుడు యెట్టున్నావని యెప్పుడైనా అడిగావా? పాడురోగంతో మా అమ్మ దిక్కులేక కుళ్ళుకున్నప్పుడు కనిపించిందావా?

"... ... ..."

"ఇది యాపారం కాదా? యేం? నే నెవరి పొట్ట కొట్టాను?

కళ్ళుంటే కుళ్ళు. కూరలమ్మే వాళ్ళ పట్టుకో-బియ్యంలో రాళ్ళమ్మే వాళ్ళనట్టుకో ట్లాకులో బంగాలు కట్టిన 'పెద్ద కోటయ్య' పట్టుకో- కూలిన కొంపలు కట్టిన కంట్రాక్టరును పట్టుకో - ఈళ్ళ సంగతి అందరికీ తెలుసు - నీకు తెలియదా? కాకుంటే చెప్పు పొవలా కాను కెన్నిసార్లు కమ్కూర్తి వడలే నీకు.

"....."

"రోగం లంటిస్తున్నా నంటావా? పుట్టుకతో పట్టుకొచ్చానా రోగాల్ని? ఒకడిచ్చినవి మరొకడుచ్చుకుంటాడు. మురికొక్కానల్లో మగ్గేవాళ్ళకు ఇళ్ళిస్తావా? చెత్తకు రీల్లో తినేవాళ్ళకు రోగా లొస్తాయని జైల్లో పెత్తావా?"

....."

"ఏం? యేదీ చేతకానప్పుడు నన్నెందుకు పట్టుకుంటావ్?" అని పోలీసుకు, రేపిక్కు వచ్చింది. మా ట్టాడి తే మక్కెలిరగగొట్టాలన్నారు.

తీసుకుపోటుంటే చుట్టూచూడ్డానికి మూగిన మనుషులు. అరగాలనిపించింది యేంచూస్తారు తొలకముఖా లేసుకుని? "పుట్టినప్పుడేముంది సిగ్గు? దొంగచూపుల సిగ్గుతో వత్తారెందుకు?

—తను హాయిగా నరని వెళ్ళింది జైలుకు. ఉక్కుపే దిగులు. పాలోదలని. పిల్లని రాతన ముండ కప్పగించి పోతున్నానని అ బాధపడ్తే తే కొంచెమన్న జైలే నయం.

— యెదురు గుడిసేలోంచి బయటి కొచ్చాడు యెరోలో. సిగరెట్లు ముట్టించి నిశబ్దంగా వోయాడు. కిటికీలో దీపం పెట్టది చేసి తయారై చొర్చు-ది యెనుకే యెళ్ళిపోయినలాటి చలోకాది కోసం.

—"తనకే పేరంలేదు. ఇంతరాత్రియినా లోడీలేదు. యెవరూరారేమో? 'రాసీ, యెవర్నీ కరుచుకున్న కొరీ అనలవుతాంది. అసంతృప్తిగా లోపలికి నడిచింది రత్నం. చీకటిలో నుంచి చీల్చుకోస్తుంది వన్నయేరుపు. రోగం వచ్చి కడుపులేని ఇక్కపిల్ల ఇంకహీనమైన యేడ్పులావుంది.

"రాక్షసిముండ రాత్రిలేదు - పగల్లేదు, ఇది పుట్టింది పొడుకొట్టింది. పుట్టినపుడే చెప్పాను. ఇంత నల్లమందు చేయుపని. చచ్చినా పీకవదిలేది, తగలడు దీన్తో. ఈ శనిగొట్టు వచ్చింది. కడుపులో చిర్చుడింది" ఎల్లను చేరి కుదించింది మునెమ్మ.

ఏడుస్తూనే వుంది. గాలిమీద ఏతుగీచినట్లు. తీతువు పన్నుగొంతుతో పానిట్లు మూల్గలేని మనిషి మూల్గినట్లు.

నోటి కందించిన ఎ.డుతర్కం తిత్తిని సీల్చి సీల్చి చీకటిని కోసేటట్లు యేడుస్తుంది.

యె తైయిన పొట్టతో ఎటుకు, లాంటి పిల్ల, వల్లుదూ తిరిగేత్రోవన వచ్చగడ్డి పుట్టదు.

నలుగూ ముట్టిన మొగ్గయేనాటికీ పెరగదు. కాని, గొడ్రాళ్ళకు బిడ్డలూ, ఆవుకు ఆరోకాలు వుండటం ఆశ్చర్యంకాదు. తండ్రి తెలియని పిల్లకు తల్లిగా మిగిలింది రత్నం.

పిల్లలో పోరాబంది వీరాస్వామి, వున్నాడు హోటలు కీ నడు కన్నయ్యవున్నాడు. బ్రోకరు రంగరాజున్నాడు. ఊళ్ళో తిరిగే వేపలేవి తుంటి పాధున్నాడు. రిక్షా సాయిబున్నాడు.

తన్ను కొన్నుక్కునే వందలమందున్నారు. వందల్లో యే ఒక్కడూ లేదు తండ్రిగా.

ఒక్కడూ లేడు.

ప్రాణం పోసుకున్న పీనుగులా యేడుస్తుంది పిల్ల.

ఆ యేడ్పుకు తెల్లవారదు తెల్లారేదాకా ఇలాగే వుండే రేపటికి తిండివుండదు.

చీరె లొంతను మడతపేసి మందానికి అంత అవకలగా పరిచింది రత్నం. గూటి కాయితంలో కాస్త పొడిని రంగరించి పిల్ల నోట్లోపోసింది రత్నం. కనిపించకుండా పిల్ల చుట్టూ గుడ్డ చుట్టింది.

'పిల్ల నెత్తుకోటానికి యెవరూ రారిక్కడికి' 'యేడ్పు వింటానికి యెవరూ రారిక్కడికి'.

—లేచి గూట్లో గడ్డపొడుకు కాస్త ముఖానికి రుద్దింది రత్నం.

వత్తి పెద్దదిచేసి చీరె పరిమానుకుంది. కప్పిందని మరకలు కొద్దివెలుగులో కలిగిన చీకట్లో కలిసిపోయాయి. రొమ్ము రెత్తి జాకెట్టు బిగించి పైట వెట్టుగా చుట్టింది రత్నం.

బయటకొచ్చి నిలబడింది.

కిటికీ వెనుక, చీకటి వంటిమీద వన్న గాయంలా వెలుగుతూంది దీపం.

వెలుగు వంటిపొర చీరెను చీల్చుకొని బయట చీకట్లో కలిసి పోతుంది.

— దూరాన గుసగుసలు - దొంగల ఘాటల్లా.

"సెకండ్ షో" వదిలాడు. అందుకే యెదురు చూసేదామె. ఆకలిని ఆశతో కప్పుకు కూర్చుదామె. కళ్ళని వత్తికాయల్లా విచ్చుకు వెటకు కుతూదామె.

"ఎవరు?"

— వెత్తున్న మనిషి వెనక్కు చూడలేదు. చేయి ఊపు కన్పించలేదు.

వన్నని నిలువు వినిపించుకోలేదు.

"ఎవరు?"

వన్నదగ్గు. గాజులశబ్దం - ఓ అడుగు రోడ్డువైపు నడచింది.

పైట చెదిరింది - "రండి," పిలిచింది.

"యెవరు?"

రొమ్ము విరచింది. చీకటిలో అరచికి కాచుకుంటూ నడచింది.

"యెంత?"

" ... ..."

"చూడవీ" - దీపం వెలుగున.

" ... ..."

"కొత్తనుకున్నావా? కొత్తవాళ్ళకే లేదీ రేటు."

" ..." - పోనీ దానిలో సగం లో సగం రేటు.

—గుడిసెలో దూరాడు.

మాట్లాడినంతసేపులేదు. రోడ్డుమీద 'సగం బట్టల్లేని వినిమాస్టారు రొమ్మని చూసి వగర్చినంతసేపులేదు.

—అర్థరూపాయి.

—వెళ్ళే మనిషిని గుమ్మందాకా పాగ నంపింది రత్నం.

చీరెను తిరగేసి కట్టింది. బుగ్గమీదగాట్లను చేతితో తుడిచింది. క్రింద రాలిన పూలను యేరి జడలో గుచ్చింది.

—బయటకు కదలబోతున్నప్పుడు తిరిగి 'బందం'లా అడ్డుతగిలింది. — పిల్లయేడ్పు.

కన్నన గుడ్డలోంచి దొక్కలెగరేస్తూ యేడుస్తుంది పిల్ల.

"ఇది గొంతెత్తితే ఈరాత్రి బరగదు. దీన్తో కూసుంటే ఈ కాస్త వేరాన్నీ వ్రక్కనోట్ల దక్కనీయదు."

గూట్లో మండు, మరికాస్త గుమ్మరించి నడచింది బయటకు.

.....

వీడీ కాలుస్తూ కూరిని దయ్యంలా పోతున్నాడు - యెవరు?

వీరాస్వామి.

"ఏందిరో, ఈరిగా ఇటుకేసి నూరు కాస్త"

"ఉన్నరబ్బు నీ వి మా కే కార్చా - కాకా కాస్తావా?"

"కూడెట్టుకుని రేపురా పో"

"యేం గీరు! ఇ-కో వేద రేపిస్తాలే..."

— తలోకిచ్చింది వేడ.

పర్కినెంటు వీరాస్వామి-కొనుక్కున్నాడు ఓ పావుసంటకు. జరుగుతుంది రాత్రి. గట్టిగా మరీ గట్టిగా కాలాన్ని కొగరించుకొని కదలని చీకటి.

ఒకటి - రెండు - మూడు - నాలుగు - అయిదు - మనుష్యులు. వేడా - పావలా - అర్థా - రెండ్రుబాలు.

జరిగే ఈరాత్రికాస్వేరట్లోకరగివగలవుతుంది

* * *

ఉదయం వెలుగు రాత్రిచీకట్ల తాడలేలేపు.

కరగిన కర్రీలేని బంగారంలా పరచుకుంది వెలుగు- మనిషాని నవ్వులా మరకలేని వెలుగు- తెల్లదాని తూటాకు చిమ్మిన వీర్గోర క్తంలా వేడిగా వుంది వెలుగు - అశ పేడ్చుకున్న భవిష్యత్తులా వ్యాపించింది వెలుగు.

వెలుగులో పెడుగుతూంది పగలు.

పగల్లో నార్మల తు నడచిం తర్వాత- లేచి కాంతిని చూడలేనట్లు కళ్ళు చిట్లించింది రత్నం.

ప్రొద్దుపే లేచి యేర్పే ఎల్లలో యేడ్చులేదు.

గుడ్డ చుట్టిన పిల్లలో కదలికలేదు.

మూసిన కళ్ళలో మార్పులేదు.

కుదిపిన ఇద్దలో ఊసిరిలేదు.

ఇది పెద్ద రదుపులు తదవళ్ళర్లేదు- ఉద్యోగం చేయనక్కర్లేదు.

పెళ్లిచేసుకుని కాపురంలో కకకక లాడక్కర్లేదు.

కాదు-

తండ్రిపేరు తెలియదని యేడ్వక్కర్లేదు- తండ్రిలేనిదే పుట్టిన పిల్లలను - దొర్తుకుని ఓడార్చే నదేళ్ళ రత్నానికి తన పిల్లను - అందుకే నోరు నొక్కాల్సి వస్తుందని తెలియదు. దారి తప్పితే కిసించే తట్టానికి తన దారి దాగుచేయటం తెలియదు.

అందుకే చీకటికన్నిన జీవితాలు - వగటి వెలుగులో చూపు కందవు - కళలకూ చెందవు.

చెకోస్లోవాకియా సప్తవర్ష ప్రణాళిక

1962 దినెంబరులో చెకోస్లొవాకియా కమ్యూనిస్టుపార్టీ 12 వ మహాసభ గతంలో జరిగిన ఆర్థికాభివృద్ధిలోని విజయాలనూ, లోపాలనూ చర్చించి, సామ్యవాద సమాజ పునాదివృద్ధి 1964-70 దశలో సప్తవర్ష ఆర్థిక ప్రణాళిక ప్రాతిపదికపై జరగాలని నిర్ణయించింది. ఈ ప్రణాళికా రచనను గురించి శ్రీ జైనెర్ వెర్గ్‌నెర్‌లో మా విలేకరితో ఇలా చెప్పారు:

మొదట్లో 1961-65 దశకు తృతీయ పంచవర్ష ప్రణాళిక వేయబడింది. అయితే 1961, 1962 సంవత్సరాలలో ఆర్థికాభివృద్ధి ప్లానులోని అంచనాలకు విన్నంగా జరిగింది. కేపిటల్ నిర్మాణంలో కొన్ని ముఖ్యమైన లక్ష్యాలు సాధింపబడలేదు. కొన్ని పెద్ద ప్రాజెక్టులు అనుకున్న వ్యవధిలో పూర్తికాలేదు వ్యవసాయోత్పత్తిలో కూడా ప్లానులో నిర్ణయింపబడిన లక్ష్యాలు నెరవేరలేదు. కాబట్టి మొదట్లో వేసుకున్న అంచనాలకంటె ఎక్కువగా వ్యవసాయ పదార్థాలు, ముడి పదార్థాలు దిగుమతి చేసుకోవలసి వచ్చింది. దీనికోసమై ఎగుమతులను ఎక్కువ చేయవలసి వచ్చింది. శ్రమ ఉత్పాదకశక్తి ప్లానులో నిర్ణయించబడిన దంతగా పెరగకపోవడం వల్ల ఎక్కువమంది ఉద్యోగులను వెయ్యవలసి వచ్చింది. దానితో ఉద్యోగుల కొరత ఏర్పడింది.

ఈ పరిస్థితిలో రెండే మార్గాలున్నాయి. తక్కిన మూడేళ్ళపాటు ప్రణాళికను కొత్త పరిస్థితికనుగుణంగా మార్చడం. లేదా ఎక్కువ కాలానికి ఒక కొత్తప్రణాళికను వేయడం, రెండవమార్గాన్నే ఎంచుకోవడం జరిగింది. తక్షణ సమస్యలను కొన్నిటిని పరిష్కరించేందుకు తొడ్పడేటట్లూ 1963 సంవత్సరానికి ఒక ప్రణాళికను వేరే తయారు చేశాము.

శ్రీ జైనెకివెర్గ్‌నెర్

పరిస్థితికనుగుణంగా మార్చడం. లేదా ఎక్కువ కాలానికి ఒక కొత్తప్రణాళికను వేయడం, రెండవమార్గాన్నే ఎంచుకోవడం జరిగింది. తక్షణ సమస్యలను కొన్నిటిని పరిష్కరించేందుకు తొడ్పడేటట్లూ 1963 సంవత్సరానికి ఒక ప్రణాళికను వేరే తయారు చేశాము. 1964-1970 దశకు ఒక సప్తవర్ష ప్రణాళికను తయారు చేస్తున్నాము.

ఈ సప్తవర్ష ప్రణాళిక యీ సంవత్సరాంతంలోగా తయారవుతుంది. అయితే యీ ప్రణాళికలో ప్రధానాంశాలు, రాబోయే అభివృద్ధికి సంబంధించిన ముఖ్యమైన ధోరణులు ఎలా వుండాలో కమ్యూనిస్టుపార్టీ 12 వ మహాసభ నిశ్చయించింది.

వ్యవసాయోత్పత్తి అభివృద్ధి వల్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుంది. పంటలను ఎక్కువ చేయడం, ఇప్పుడున్న సాగుభూమిని సాధ్యమైనంత ఎక్కువగా వినియోగించడం తరగాలి. వివిధ పద్ధతులద్వారా పంటల రాబడిని ఎక్కువ చేయాలి. పరిశ్రమలు ఎక్కువగా రసాయనిక ఎరువులను ఉత్పత్తి చేసే పిలాలకు సరఫరా చేయాలి. 1970 నాటికి ప్రతి హెక్టారు సాగు భూమికి 200 కిలోగ్రాముల పోషకపదార్థాలు అత్యం కావాలి.

రసాయనిక పరిశ్రమలు బాగా పెరిగి ఇతర పరిశ్రమలకు ముడిపదార్థాలను సరఫరా చేయాలి.

ఈ సప్తవర్ష ప్రణాళికలో, యితర పరిశ్రమల (ప్రధానంగా ఇంజనీరింగు పరిశ్రమలు, లఘుపరిశ్రమలు, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు) విస్తృత పునర్నిర్మాణానికి అవకాశం కలిగిందబడుతుంది. ఈ పునర్నిర్మాణం శ్రమ ఉత్పాదన శక్తి పెరుగుదలకు దాల అవసరం సాంకేతికమైన మార్పులవల్ల పరిమిత ముడి పదార్థాలనూ, విద్యుచ్ఛక్తి మూలాధారాలనూ బాగా వినియోగించుకునేందుకు వీలు కలుగుతుంది.

ఉత్పత్తి పెరిగినట్లయితే ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరుగుతాయి. ఉదాహరణకు, 1970 నాటికల్లా వస్తువుల వాడకం సుమారు 25 శాతం పెరగాలి. గృహ వినియోగ సమస్య పరిష్కరింపబడాలి. పని గంటలు తగింపబడాలి. 1970 నాటికి గని కార్మికులు, కష్టమైన పనులుచేసే కార్మికులు వారానికి 40 గంటలూ, ఇతర కార్మికులు 42 గంటలూ పనిచేస్తారు.

ప్లానింగులో కొత్త పద్ధతులు ప్రవేశపెట్టబడతాయి. కాస్త విశ్లేషణం, పెక్కాలంశాల అభివృద్ధినీ, అందుమూలంగా ఆర్థిక రంగంలో వచ్చే పరిణామాలూ కూడా ప్లాను చేయడం జరుగుతుంది.

ఈ సప్తవర్ష ప్రణాళిక దశలో చెకోస్లొవాకియా యితర సామ్యవాద దేశాలతో సహకారం పెంపొందించుకుంటుంది. అనేక రకాల వస్తువులను యిచ్చి పుచ్చుకుంటుంది.

వస్తూత్పత్తి రంగంలో యీ దేశం పరస్పర సహాయ సమితి, ఒకొక్క దేశం ప్రత్యేకంగా కొన్ని వస్తువులను ఉత్పత్తి చేయడం గురించి చేసిన సిఫారసుల సమన్వయిస్తుంది. చెకోస్లొవాకియాకు యీ ప్రత్యేకీకరణ చాలా లాభదాయకం.

పరస్పర సహాయ సమితి పశ్చాత్యదేశాలు ఒక సమిష్టి ప్లానింగు సంస్థను నెలకొల్పుకోవాలని సోవియట్ ప్రధానమంత్రి కృశ్చేవ్ చేసిన ప్రతిపాదనను చెకోస్లొవాకియా కమ్యూనిస్టు పార్టీ 12 వ మహాసభ పూర్తిగా అమోదించింది. ఇలాంటి సంస్థ సామ్యవాద దేశాల ఆర్థికాభివృద్ధికి చెకోస్లొవాకియా సప్తవర్ష ఆర్థికాభివృద్ధికి చాలా దోహదం చేస్తుంది.

పామీరో బోగ్లియాటీ నివేదిక

[3 వ పేజీ తరువాయి]

లను అవలంబించేసుకొని ముందుకు పోవాలి. అలా పోవాలని మేము ఎప్పుడూ చెబుతూనే ఉన్నాం. ఐతే ఈనాడు ఈ సిద్ధాంతాలను లోతుగా తరచి పెంపొందింపవలసిన అవసరం ఉంది సోషలిజానికి శాంతియుత పరివర్తన సాధ్యం అనే దానిని గాఢంగా అధ్యయనం చేయడం వల్ల, బూర్జువా రాజ్యాంగం (సైట్)లో ప్రజాతంత్ర పార్లమెంటరీ సంస్థల పరిమితులను విశాల మొనర్చడానికి. ఆర్థిక, రాజకీయ వ్యవహారాలలో కార్మికులు కష్టజీవులైన ప్రజానీకమూ పాల్గొనే రూపాలు ఎలాంటివైతే ఎక్కువ ఉపయోగకరంగా ఉంటాయో, సమాజం చేయదానికి సహాయపడతాయో బూర్జువా ప్రభుత్వ స్వభావాన్ని ఇంకా మారని రాజ్యాంగ చట్రంలోనే అధికారస్థానాలను కార్మిక ప్రజలు గెల్చుకోడం సాధ్యం అనే సమస్య అవిరళం ఉదయించుతుంది. అందువల్ల, బూర్జువా ప్రభుత్వ స్వభావాన్ని కూడా లోపలనుండే క్రమంగా మార్చడానికి పోరాటానికి గల అవకాశ సమస్యకూడా ఉదయించుతుంది.

మహాసంక్షోభ దేశంలో లాగా కమ్యూనిస్టు ఉద్యమం బలంగా ఉన్న దేశాలలో (ఫ్రాన్సులో కూడా) రాజకీయ పోరాటం నుండి ఇప్పుడు తలెత్తుతున్న కేంద్రసమస్యగా ఇది అభివృద్ధి చెందుతూంది. ఈ పోరాటానికి మరింత తీవ్ర స్వరాన్ని కలిగిందడం సహజంగానే అవసరం. అప్పుడే దానిపై ఆధారపడి భవిష్య దవకాశాలు ఉంటాయి.

ఈ సమస్యలను బాగా పరిష్కరిందడానికి నిస్సందేహంగా అంతర్జాతీయ మహాసభ తోడ్పడుతుంది. ఐతే ఆ సమస్యలను లోతుగా తరచి పరిష్కరించడం వల్ల నింది వ్యక్తీకరణంగా అయా పార్టీలది. అందుచేత సాధారణంగా రూపకర్త సూత్రాలు ఈ విషయంలో ప్రతిబింబకంగా ఉంటాయి. ప్రస్తుత దాత్రక అభివృద్ధి సాధారణ అవకాశాల పరిమితిలోనే (ప్రపంచ వ్యాపిత సోషలిజానికి పురోగమించడం. జయించడం) ఇప్పుడూ, ఇకముందు కూడా సోషలిజానికి పురోగమించడానికి, విజయం పొందడానికగల నిర్దిష్టరూపాలు, పరిస్థితుల గత లో కంటే చాలా విభిన్నంగా ఉంటాయని నా అభిప్రాయం. ఇదేసమయంలో వివిధ దేశాలలోని పరిస్థితులలో లేకపుంది. అయినచేత ప్రతిపార్టీ స్వతంత్రంగా వ్యవహరించడం నేర్చుకోవాలి. ఆ యా దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలకు స్వాతంత్ర్యం అనే విషయం లో మనం కృతనిశ్చయంతో వట్టుబట్టాలి, ఇది మన ఉద్యమంయొక్క అంతరంగిక వాంఛ మాత్రమేకాదు; ప్రస్తుత పరిస్థితులలో మన అభివృద్ధికి అది అవసరం, ఆ కారణంవలన, అంతరాయిక శ్రేణీకృతనడ్డస్థను తిరిగి నెలకొల్పాలనే ప్రతిపాదనమామేమువ్యతిరేకం, మన ఉద్యమంలో, అంతర్జాతీయ కార్మికోద్యమంలో ఐక్యతను దృఢతరంగా కొరే వాళ్ళమేము. కాని ఈ ఐక్యత మన విద్దిష్ట రాజకీయ పరిస్థితులలో, ప్రతి దేశంలోను అభివృద్ధి వేగం బట్టి, పరిస్థితిని బట్టి వాటికనుగుణంగా సాధింపాలి. ఐతే కొన్ని పార్టీలు ఇతర పార్టీల నుండి విడివడి పోయే ప్రమాదం దీనివల్ల ఉత్పన్నం కావచ్చు. అందువల్ల కొంతగందరగోళం ఏర్పడవచ్చు. ఈ ప్రమాదాలకు వ్యతిరేకంగా మనం పోరాడాలి. అందుకోసం అనేక దర్శనాలు అవలంబించాల్సిన అవసరంవుంది. అవి విభిన్నపార్టీలు ఎక్కువగా పరస్పర సంబంధాన్ని నెలకొల్పుకోవడం. నిశ్చితమైన కొన్ని పార్టీల గ్రూపులు ఉమ్మడిగాఉండే సమస్యలను పరిశీలించే విధంగా ఈ దర్శనం బహిరంగంగా కూడా జరపవచ్చు. అలా జరిపే సమయంలో తగినంత చాతుర్యంతో, ఉభయపక్షాలకు గౌరవాన్ని ప్రదర్శించుకూ, వాస్తవిక వాదనల పునాదిపై ఆధారపడుతూ, అల్బేనియన్లు, చైనావారు ప్రదర్శించుతున్న మొరటు తనం అవశ్యతరకొట్టుకొనిపోకుండా చర్చల్ని జరపాలి.

పలసదేశాల మాజీపలస దేశాల ఉద్యమాలతో సంబంధాలు

మన ఉద్యమం అభివృద్ధి చెందాలంటే పరస్పర పరిచయం సహకారం అనే భావనలో విస్తృత సంబంధాలను పెట్టుబడిదారీ దేశాల కమ్యూనిస్టుపార్టీలతోను పలస దేశాలలోని మాజీ పలసదేశాలలోని స్వాతంత్ర్య ఉద్యమాలతోను నెలకొల్పుకోడం చాలా ముఖ్యమని భావిస్తున్నాం. ఈదేశాలలోని కమ్యూనిస్టుపార్టీలు గాక, సామ్రాజ్యవాదంతో స్వాతంత్ర్యాభివృద్ధి పోరాడే శక్తులన్నింటితోను, పార్శ్వమైతే, నూతనంగా స్వాతంత్ర్యంపొంది అత్యుదయకర ప్రభుత్వాలున్నచోట్ల ఆ పాలకవర్గాలతోను, అలాంటి సంబంధాలను ఏర్పరచుకోవాలి. సామ్రాజ్య వాదానికి పలసవిధానానికి వ్యతిరేకంగా ఉమ్మడి పోరాట పేదికను తయారు చేయడం లక్ష్యంగా ఉండాలి. ఒకానొకప్పుడు పలసదేశాలుగా ఉన్న వాటిని అభివృద్ధి చేయడానికి సోవియట్ మార్గాలకు సంబంధించిన సమస్యలను, సోషలిజాన్ని సాధించే లక్ష్యం ఎలా అక్కడ రూపొందించబడుతుంది అనే దృక్పథంతో, ఇదే సమయాన మనం గాఢంగా పరిశీలించాలి. ఇవన్నీ మనమిదికరకు సంబంధించని కొత్త విషయాలు. అందుచేత, నేనిదివరకే చెప్పినట్లు ఈ సమస్యలకు ప్రత్యేకంగా పరిమితమయ్యే అంతర్జాతీయ మహాసభను ఏర్పరచడాన్ని నేను హర్షించుతున్నాను. ఏమైనా ఇకనుండి ఈ సమస్యలపై మరింత దృష్టిని కేంద్రీకరించాలి. మన పనిలో ఇది మరీ మరీ ప్రముఖ భాగమై వుండాలి.

సోషలిస్టు ప్రపంచ సమస్యలు

సోవియట్ యూనియన్‌పైన, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ దాని నాయకులపైన, ముఖ్యంగా క్రాస్నోడ్ కృశ్చేవ్‌పైన, చైనా, అల్బేనియాలు చేసిన సబ్బసగ్గాలేలేని, సిగ్గులేని ప్రచారం విశాల ప్రజానీకంపైన ఎట్టి ముఖ్యమైన ప్రభావాన్ని కలుగచేయలేదని నేను నిస్సందేహంగా చెప్పగలను. ఐతే దానిని బూర్జువా దేశాలా ప్రభుత్వాలు, ప్రచారకులు అన్నివిధాల ఉపయోగించుకొన్నమాట నిజమే.

విశాల ప్రజానీకంలో సోవియట్ యూనియన్ ప్రతిష్ఠ, అధికారమూ అపారంగావుంది. మొట్టమొదట సరళత లేకుండా చైనావారు మోపే అత్యంత నింద పైతం (సోవియట్ యూనియన్ బూర్జువా స్థాయికి పతనమైందనే లాంటిది) ప్రజానీకంలో చొరబడలేదు. కొంత అశ్చర్యాన్ని కలిగించిన ఒకే ఒక విషయం చైనా నుండి సోవియట్ ప్రవీణులను వెనక్కి రప్పించిన చుదనయే.

రెండు మహాయుద్ధాల విజయాలను సాధించిన పరిణామం రష్యా. చైనాలో సోషలిజం వచ్చింది. అలాంటి దేశాలమధ్య అంత తీవ్రమైన వివాదం ఏర్పరిందన్న విషయమే ప్రజానీకానికి - కనీసం మా దేశానికి సంబంధించి సంతవరకు కమ్యూనిస్టులలో ఎక్కువమందికి- అందోళన కల్గించింది. ఈ అంశం సోవియట్ కమ్యూనిస్టులలో ఎక్కువమందికి- అందోళన కల్గించింది. ఈ అంశం సోవియట్ సూత్రాల విషయం-లోనే దర్పలను రేపుతోంది. ఈ వివాదానికి పర్యవసానగా దారితీసిన దారిద్రక, రాజకీయ, పార్టీ, వ్యక్తిగత పరిస్థితులను వివరించడానికి మేము తీవ్రంగా ప్రయత్నించవలసి వచ్చింది. నేను మరొక విషయం చెప్పాలి. నీదరైతుడున్న విస్తృత ప్రాంతాలు ఇటలీలో ఉన్నాయి. చైనా విప్లవం రైతు విప్లవంగా వారిలో చాలామంది భావిస్తున్నారు. అందుచేత చైనా సిద్ధాంతాలగురించి మా పార్టీ దర్పించడ తప్పలేదు. పెద్ద పెద్ద బహిరంగ సభలలో కూడా మా పార్టీవారిని విమర్శించి వారి సిద్ధాంతాలను ఖండించవలసి వచ్చింది. ఇటలీ దక్షిణభాగంలో అల్బేనియా భాష మాటాడే అల్బానియా ప్రదేశాలమధ్య ఇప్పటికీ ఎవరూ ఎట్టుచుకోడంలేదు.

చైనాతో ఘర్షణతోపాటు, సోషలిస్టు ప్రపంచంలో మనస్పర్థలు ప్రసారింపవలసిన మరికొన్ని సమస్యలున్నాయని నా అభిప్రాయం.

సోషలిస్టు దేశాలలోను, సోవియట్ యూనియన్‌లో కూడా ప్రతిదీ సరిగానే జరిగిపోతుందని చెప్పడం తప్పు. ఇది ఈ దేశాల విషయమై 1960 తీర్మానంలో చేసిన తప్పు. సోషలిస్టుదేశాలలో కొన్ని చిక్కులు, వైరుధ్యాలు, కొత్త సమస్యలు తలయెత్తుతున్నాయి. వాటి వాస్తవిక ప్రాముఖ్యతను గుర్తిస్తూ, మనం ఆ సమస్యలగురించి అలోచించాలి. అంతా సజావుగానే ఉంటుందని మొదట అభిప్రాయం తలుగజేయడం, ఆ తర్వాత హఠాత్తుగా చిక్కు పరిస్థితులను గురించి చెప్పడం, వాటిని వివరించడం చాలా అధ్వాన్నమైన పంగతి. ఇది ఏదో కొన్ని విషయాలకు సంబంధించినదిమాత్రమేకాదు. సోషలిస్టునిర్మాణంలో ఆత్మకంగాను, రాజకీయంగాను అనేక సమస్యలలో కూడిన విషయం ఇది. పాశ్చాత్య దేశాలలో వీటిని గురించి మిడిమిడి జ్ఞానం లేదా ప్రాదమిక జ్ఞానం మాత్రమే వుంది. వివిధ దేశాలలోని పరిస్థితిలో ఉన్న భేదాలగురించి, వివిధ ప్రణాళికా పద్ధతుల గురించి, వారి అభివృద్ధికర పరివర్తనల గురించి, అవలంబించిన పద్ధతుల గురించి, వివిధ దేశాల ఆర్థిక సమ్మేళనంవల్ల ఉదయించిన చిక్కుల గురించి అవగాహనలేదు - కొన్ని పరిస్థితులను అర్థంచేసుకోడం కష్టమనిపించుతోంది. కొన్ని సందర్భాలలో బోలషివిస్టు దేశాలమధ్య అత్యవసర సమస్యలపైన బహిరంగ దర్పణ జరపడం ఉపయోగకరం కావచ్చు. దీనిలో ఈ దేశాల నాయకులుకూడా పాల్గొనాలి. అలాంటి దర్పణ నిస్సందేహంగా సోషలిస్టు విధానానికి ప్రతిష్ఠను అధికారానికి దోహదంచేస్తాయి.

స్టాలిన్‌పైచేసిన విమర్శలు తొలికైనగాయాలు కల్గచేశాయన్న విషయాన్ని కాదనలేము.

అందులో అతి తీవ్రమైనది మనకు సన్నిహితంగా ఉండే వర్గాలుకూడా మూతన ఆర్థిక, రాజకీయ విజయాలవల్ల కొంత నిరాశావాదం ప్రదర్శించడం. ఏదో సందిగ్ధంగా తప్పితే స్టాలిన్ వ్యక్తిపూజకు మూలమైన సమస్య ఇంతవరకూ పరిష్కరింపబడలేదు. అసలు అది ఎలా సంభవమైంది అనే దానికి వివరణ లభించలేదు.

స్టాలిన్ య